నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రామంతాపూర్,ఆగస్టు 28 : రాంరెడ్డినగర్ ఫీడర్ పరిధిలోని బాలకృష్ణానగర్,కేసీఆర్‌నగర్, సాయికృష్ణా కాలనీ, శ్రీరామా కాలనీ, వెంకటసాయినగర్, శ్రీనగర్‌కాలనీ, అన్నపూర్ణాకాలనీ, సాబేరాకాలనీ, కుర్మానగర్, సత్యన గర్,లక్ష్మీశ్రీకాంత్‌నగర్ కాలనీ, కేటీఆర్‌నగర్,భరత్‌నగర్‌రోడ్డునంబర్ 10, శ్రీనగర్‌కాలనీ ,కామాక్షిపురం,వాసవీనగర్, రాంరెడ్డినగర్,ఏరియాల్లో గురువారం 10 నుంచి మధ్యాహ్నం 2గంటలవరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

ఎల్ఎన్‌నగర్ ఫీడర్ పరిధిలో..

ఎల్ఎన్‌నగర్ ఫీడర పరిధిలో టీవీకాలనీ,గాంధీనగర్,నేతాజీనగర్, అరవిందనగర్, శ్రీరామంతాపురం, చర్చికాలనీ, శ్రీరమణపురం,కేటీఆర్‌కాలనీ,జనప్రియ అపార్టుమెంట్,జిహెచ్‌ఎంసీ డంపింగ్ యార్డు ఏరియాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ ఉండదని ఆయన తెలిపారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

ఎండీ అశోక్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్

మల్కాజిగిరి,ఆగస్టు 28: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం ఖైరాతాబాద్‌లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డిని కలిసి డివిజన్‌లో డ్రైనేజీలను నిర్మించాలని కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్ మాట్లాడుతూ పూలపల్లి బాలయ్య కాలనీ, సూర్యనగర్, ఆర్‌కెహెచ్‌వీవీ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నం గా ఉందని అన్నారు. శిథిలావస్థకు చేరిన డ్రైనేజీలను తొలగించి కొత్తగా డ్రైనేజీలను నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

కీసర,ఆగస్టు28: శ్రావణ మాసంలో భాగంగా కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామికి బుధవారం వేదపండితులతో పాటు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు క్యూలైన్లలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

మల్కాజిగిరి, ఆగస్టు 28: గంజాయి అమ్ముతున్న ఇద్దరిని అరెస్టు చేసిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... శ్రీకృష్ణసాయినగర్‌కు చెందిన సమీర్ వాంగ్మేర్‌తో పాటు మరో బాలుడు ఔరంగాబాద్ నుంచి తక్కువ ధరకు గంజాయి 1కిలో 200గ్రాములను తీసుకుని వచ్చారు. స్థానికంగా ఉన్న ఓఫంక్షన్‌హాల్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో గంజాయిని అమ్ముతున్నారు. విశ్వసనీయ సమాచారంతో వారిని పట్టుకొని తమదైన శైలిలో ప్రశ్నించడంతో గంజాయిని తీసుకువచ్చి అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారు. దీంతో వారిపై కేసు నమోదు చేశారు. ఇద్దరి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు.

విద్యార్థులకుశాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన

మేడ్చల్, ఆగస్టు 28 : విద్యార్థులకు శాస్త్రసాంకేతిక రంగాలపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఇస్రో ఆధ్వర్యంలో 'స్పేస్ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సంస్థ ప్రతినిధి ఆరీఫ్ బాబా సాహెబ్ తెలిపారు. శామీర్‌పేట మండలం జగన్‌గూడలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో బుధవారం స్పేస్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాల్లోని పురోగతిపై అవగాహన కల్పించడం, శాస్త్రీయ వైఖరిని పెంపొందించడం, అంతరిక్షంపై మక్కువ కల్పించడానికి స్పేస్ ఆన్ వీల్స్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ, అకాడమిక్ కో ఆర్డినేటర్ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశం

ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డితో కలిసి మున్సిపల్ అధికారులకు సమస్యలను వివరిస్తున్న పలు కాలనీలవాసులు

నేరేడ్‌మెట్, ఆగస్టు 28: నియోజకవర్గ సమస్యలను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయంలో డీసీ రాజును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కలిసి నేరేడ్‌మెట్ డివిజన్ మనిఎంక్లేవ్, ఓంశ్రీ అపార్ట్‌మెంట్ తదితర కాలనీవాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ మహేశ్, ఏడీఈ ముత్తయ్య, విద్యుత్ అధికారులు వెంకటేష్, హర్టికల్చరల్ డీఈ మహేష్, టౌన్‌ప్లానింగ్ అధికారులు తుల్జాసింగ్, ఏఈ సృజన, నాయకులు రాముయాదవ్, జీకే హన్మంతరావు, ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సాయిగౌడ్ పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మిస్తాం..

మల్కాజిగిరి: మురుగు నీరు ప్రవహించడానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను నిర్మిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ డివిజన్ దినకర్‌నగర్‌లో ఎమ్మెల్యే పాదయాత్రచేసి ఓపెన్ డ్రైన్, వెంకటాపురంలో కల్వర్ట్‌నను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఓపెన్ డ్రైన్‌లవల్ల ప్రజలకు వ్యాధులు వ్యాపిస్తాయని అన్నారు. గతంలో ఏర్పాటు చేసిన ఓపెన్ డ్రైన్‌లను తొలగించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ఏర్పాటు చేస్తామన్నారు. డ్రైన్‌లను విస్తరించడంతో వరదముంపు రాకుండా ఉంటుందని అన్నారు. వరదముంపు రాకుండా బాక్స్ డ్రైన్‌లను నిర్మిస్తామన్నారు. నాలాలు ఆక్రమించి ఇండ్లతో పాటు ర్యాంప్‌లను నిర్మించడంతో వరద నీరు పారడానికి ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. దీంతో కాలనీలు వరదముంపునకు గురవుతున్నాయని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న బాక్స్ డ్రైన్‌ల నిర్మాణపనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, ఏఈ లక్ష్మి, ఇరిగేషన్ ఏఈ పృథ్వీ, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, నాయకులు అనిల్‌కిశోర్, మణికర, చందు తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ డివిజన్‌లో ఓపెన్ డ్రైనేజీ కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయం

డబిల్‌పూర్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి నిర్వహిస్తున్న భూమిపూజ

మేడ్చల్ రూరల్, ఆగస్టు 28: పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకారం అందించడం అభినందనీయమని మేడ్చల్ మాజీ ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఒసాట్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సుమారు రూ.1 కోటి నిధులతో నిర్మించే ఐదు అదనపు గదుల నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని కోరారు. అనంతరం ట్రస్ట్ ప్రతినిధి నర్సింగ్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి, చిన్నారులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనేదే తమ సంస్థ లక్ష్యమని అన్నారు. దేశంలో 110 ప్రభుత్వ పాఠశాలలకు ఆర్థిక సహకారం అందించామని, రాష్ట్రంలో రెండోది డబిల్‌పూర్ పాఠశాల అని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాజమల్లారెడ్డి, గీతా భాగ్యరెడ్డి, సంజీవ రావు, గ్రామ ప్రత్యేక అధికారి వినూత్న, ఒసాట్ సంస్థ ప్రతినిధులు సత్యప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భాగ్యరెడ్డి, అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురం చెరువులో..

పేరుకుపోయిన గుర్రపు డెక్క

నేరేడ్‌మెట్, ఆగస్టు 28: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం చెరువులో గుర్రపు డెక్క పేరుకుపోయింది. దీంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది పరిసర ప్రాంతాల వాసులు ఇబ్బందులు పడుతున్నారు. రామకృష్ణాపురం చెరువు, బండ చెరువుల్లో గుర్రపుడెక్క పేరుకుపోయి దోమలకు స్థావరాలుగా మారాయి. ఆయా చెరువులకు ఆనుకొని ఉన్న దేవినగర్, సైనిక్‌నగర్, బాలాజీకాలనీ, బ్యాంకుకాలనీ తదితర ప్రాంతాల వాసులు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటిపడితే చాలు గుంపులు, గుంపులుగా ఇండ్లల్లోకి చేరి కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యాల పాలవుతున్నామని వాపోతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక నాయకులు చొరవ తీసుకొని గుర్రపుడెక్క తొలగించి, దోమల సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

గుర్రపుడెక్కతో నిండిన రామకృష్ణాపురం చెరువు

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

చిలుకానగర్ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత

రామంతాపూర్,ఆగస్టు 28: సీసీ రోడ్ల పనుల్లో నాణ్యత పాటించాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ అధికారులను ఆదేశించారు. బుధవారం డివిజన్ పరిధిలోని మర్రి చెట్టు నుంచి శివాలయం వరకు రూ.36 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారుల పర్యవేక్షించాలని సూచించారు.కార్యక్రమంలో డీఈ నిఖిల్‌రెడ్డి,ఏఈ రాజ్‌కుమార్,కేదార్,నాయకులు కొండల్‌రెడ్డి,మాసశేఖర్,ఎండీ షఫి, హనీఫ్, సుందర్,అనసూయ,శైనాజ్‌బేగం,శ్యామ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి

గడప పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, ఆగస్టు 28 : ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఓల్డ్ మల్లాపూర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా బుధవారం ఆలయ గడప పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన సీతారామంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ సభ్యులు ఐక్యంగా దాతల సహకారంతో అభివృద్ధి చేయడం చాలా ఆనంద దాయకమన్నారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఘట్‌కేసర్,ఆగస్టు28: రాచకొండ సీపీ సుధీర్‌బాబు బుధవారం పోచారం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం సమీపంలోని పోచారం పోలీ స్టేషను పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను పరిశీలించారు.సిబ్బంది సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలు,పనితీరు వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిసరాలను ఆయన పరిశీలించారు.సమస్యాత్మక ప్రాంతాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీపీ ఆదేశించారు.పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి,సీఐ రాజు,సిబ్బంది పాల్గొన్నారు.



నాచారం ప్రధాన రహదారిపై పెద్ద గుంత పడడంతో ఆ మార్గం గుండా ప్రతి నిత్యం వెళ్లే వాహనదాలు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని గుంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

వక్ఫ్‌బోర్డు సమస్యపై కాంగ్రెస్‌ది ద్వంద వైఖరి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల పవన్‌రెడ్డి

బోడుప్పల్, ఆగస్టు 28: వక్ఫ్‌బోర్డు సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ సామల పవన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వక్ఫ్‌బోర్డు సమస్యపై కాంగ్రెస్ వైఖరేమిటో సూటిగా చెప్పాలని ప్రశ్నించారు. ముస్లిం సంతుష్టీకరణకు నాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వక్ఫ్‌బోర్డును ఏర్పాటు చేసింది నిజం కాదాని ప్రశ్నించారు.సమస్య పరిష్కారంకోసం వక్ఫ్ బోర్డు బిల్లును మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెడితే బిల్లును తీవ్రంగా వ్యతిరేకించింది కాంగ్రెస్ కాదా అని నిలదీశారు. వక్ఫ్‌బోర్డు సమస్య పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన బోడుప్పల్ జేఏసీ 7వేల కుటుంబ జీవితాలతో చెలగాటమాడుతుందని, వక్ఫ్‌బోర్డు ఎత్తివేతను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ నాయకులతో అంటకాగుతూ జేఏసీ నాయకులు ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.2023 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే వక్ఫ్‌బోర్డు సమస్యను పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ మాటలు నీటి మూటల య్యాయని ఎద్దేవా చేశారు.కార్యక్రమంలో స్థానిక బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు విజయ్, నర్సింగ్ రావు, రవి, విజయలక్ష్మి, పద్మారెడ్డి, రాధిక, ఆనంద్, మహేశ్, మురళీధర్‌మధుసూదన్‌రెడ్డి, కొమురయ్య, కాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పనులకు మేయర్ శంకుస్థాపన

ఆలయ పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్, ఆగస్టు28: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగిఉండాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బుధవారం నగరపరిధి 6వ డివిజన్‌లోని ఆంజనేయస్వామి ఆలయ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 18వ డివిజన్ ఆకృతి టౌన్‌షిప్‌లోని వినాయక విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, నాయకులు కిశోర్‌గౌడ్, వెంకటేశ్‌గుప్తా, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మేడ్చల్‌రూరల్,ఆగస్టు 28: గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మున్సిపల్ కౌన్సిలర్లు బుధవారం పంపిణీ చేశారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన వెంకాయమ్మకు రూ. 60 వేలు, శివకుమార్‌కు రూ. 11,500లు, చంద్రకళకు 28,500లు, అయూబ్‌కు రూ. 54 వేలు, మహేశ్‌కు రూ. 9 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు మంజూరు కాగా వారికి ఆ చెక్కులను మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అమరం జైపాల్‌రెడ్డి, హేమంత్ రెడ్డి, బాల్‌రాజ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్,నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన కౌన్సిలర్లు

ఘనంగా గణపతి, నవగ్రహ

విగ్రహాల ప్రతిష్ఠాపన

శామీర్‌పేట, ఆగస్టు 28: తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ మల్లన్న కాలనీలోని హనుమాన్ ఆలయంలో గణపతి, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే చ ఆమకూర మల్లారెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఉద్దెమర్రి గ్రామంలోని పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణి వీరారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

జిల్లా యాదవ సంక్షేమ సంఘం

యూత్ కన్వీనర్‌గా చందు వరుణ్‌యాదవ్

రామంతాపూర్,ఆగస్టు 28 : మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా యాదవ సంక్షేమ సంఘం యూత్ విభాగం కన్వీనర్‌గా రామంతాపూర్‌కు చెందిన చందు వరుణ్‌యాదవ్‌ను నియమిస్తూ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి బీనవేని మల్లేశ్ యాదవ్, యువజన అధ్యక్షులు గంగుల మధుయాదవ్ ఉత్తర్వులు జారీ చేసి ఆ నియామకపు పత్రాన్ని అతనికి అంజేశారు. ఈ సందర్భంగా వరుణ్ యాదవ్ మాట్లాడుతూ కార్యవర్గం పిలుపుమేరకు తన వంతు బాధ్యతలను నిర్వహిస్తూ యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తనకు పదవి రావడానికి కృషి చేసిన యాదవ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

లారీఢీకొని బాలుడు మృతి

మేడ్చల్, ఆగస్టు 28: రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మేడ్చల్ పట్టణానికి చెందిన రవీందర్ కండ్లకోయలో శుభ కార్యానికి తన కొడుకు సాయి సాత్విక్ (14)తో కలిసి బైక్‌పై సోమవారం రాత్రి బయల్దేరాడు. ఈ క్రమంలో మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలో పిల్లర్ నంబరు 57 వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో సాయి సాత్విక్ మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి

పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

జవహర్‌నగర్, ఆగస్టు 28: పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని 12వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన పోచమ్మతల్లి ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, కార్పొరేటర్ సతీష్‌కుమార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ము దిరాజ్, సీనియర్ నాయకులు నర్సింహాయాదవ్, నవీన్‌గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం పట్ల సంబురాలు

రామంతాపూర్‌లో సంబురాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు.

రామంతాపూర్, ఆగస్టు 28: రాజకీయ ప్రేరేపిత కుట్రతోనే ఎమ్మెల్సీ కవితను జైల్‌లో పెట్టినా చివరికి న్యాయమే గెలిచిందని రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం కవితకు బెయిల్ రావడం పట్ల పటాకులు కాల్చుతూ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు సూరంశంకర్,నర్సింహ,మనీశ్,కృష్ణ, బాల్‌రెడ్డి,ముత్యాల మధు,తుడి , జాన్,తదితరులు పాల్గొన్నారు.

పశు సంబంధవ్యాధులకూ హోమియో మందులు

సెమినార్‌లో డాక్టర్ సుజిత్ సింగ్ మక్కర్‌ను సన్మానించిన హోమియో కళాశాల ప్రతినిధి బృందం

రామంతాపూర్,ఆగస్టు 28: పశు సంబంధవ్యాధులకు హోమియో మందులు బాగా పనిచేస్తాయని పంజాబ్ నుంచి వచ్చిన వెటర్నటరీ హోమియో డాక్టర్ సుజిత్ సింగ్ మక్కర్ అన్నారు. బుధవారం రామంతాపూర్ ప్రభుత్వ హోమియో వైద్యశాలలో మృగశాల వైద్యసేవలలో కృత్రిమ మేధ ,హోమియో సమగ్రతపై సెమినార్‌లో ఆయన యూజీ విద్యార్థుల నుద్దేశించి ప్రసగించారు. ఏఐన్ టెక్నాలజీ సమగ్రపర్చడం ద్వారామృగశాల వైద్యసేవలలో సరికొత్త విధానాలను ఎలా అభివృద్ధి చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్‌శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి,పీజీ ప్రొఫెసర్ శ్రీనివాసులు,ప్రొఫెసర్స్ వినోద,ఇందిర,శౌరి, అధ్యాపక సిబ్బంది అరుంధతి,సౌజన్య, భావన, నందకిశోర్, దుర్గాప్రపాద్,శ్రీకాంత్, అనిల్,సంగీత,శ్వేత,తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం..

నాచారం డివిజన్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్‌శాంతి సాయిజెన్ శేఖర్.

రామంతాపూర్, ఆగస్టు 28 : నాచారం కార్తికేయనగర్‌లో బుధవారం స్థానికులు, అధికారులతో కలిసి కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ బుధవారం పర్యటించారు. వీధినంబర్ 9.10లలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులు కోసం నిధులు మంజూరు చేయించామన్నారు.కాలనీలో త్వరలో రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు.డివిజన్‌లో ఏసమస్యలున్నా తక్షణం పరిష్కరిస్తునానమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ దీప్తి, ఇన్‌చార్జి ఏఈ స్రవంతి,కాలనీ వాసులు మల్లారెడ్డి,శ్రీనివాస్,ప్రసన్న,వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయకుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను ఎక్స్‌లో..

అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మల్కాజిగిరి, ఆగస్టు 28: ఎమ్మెల్సీ కవితపై పెట్టిన కేసులో సుప్రీం కోర్టు బెయిల్ ఇచ్చిన సందర్భంలో కొంత మంది టీవీలు, ఎక్స్ వేదికగా ఎమ్మెల్సీ కవితపట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు నిరాధారమైన ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేట్లు మహిళా కమిషన్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుమలత హేమ, ఆదర్శ్‌సింధు, శాంతి, కవిత, శైలజ, దిప్‌య్యా, పద్మ, గీత, సునీత, రోజ, అర్చన, సబియాబేగం తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర మహిళా కమిషన్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు

పండ్ల తోటల గణనపై శిక్షణ

శామీర్‌పేట,ఆగస్టు28: జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో రాష్ట్ర అర్థ గణాంక శాఖ అర్థ గణాంక శాఖ ఉపగణాంక అధికారి కవిత, సహాయ గణాంక అధికారి పండ్లు, కూరగాయల గణన చేసే పద్ధతులపై శిక్షణా తరగతులను నిర్వహించి, ఆలియాబాద్‌లో పండ్ల తోటల గణనపై వాస్తవ అవగాహన కల్పించారు. శిక్షణలో ఏవో శిల్ప, స్వప్న, ఉప గణాంకాధికారులు బాలమణి, అశోక్‌కుమార్, శామీర్‌పేట,కీసర, మూడుచింతపల్లి, ఘట్‌కేసర్, మేడిపల్లి మండలాల గణాంకాధికారులు ఉన్నారు.

PUBLIC NOTICE

Our client **B.Aditya Sandilya, S/o. B.Venkata Satyanarayana,** R/o.H.No. 6-29, Plot No.35, Gayatri Nagar, Dammaiguda Medchal-Malkajgiri District is intending to purchase Residential Independent House H.No.5-229, Plot Bearing No.128, admeasuring 156 Sq.yards, and Plot No.129 part admeasuring 78.0 Sq.Yards Thus Totally admeasuring **234.0 Sq.Yards** or 195.62 Sq.Mtrs., (including Plinth Area 1550.0 Sq.Fts., R.C.C., in Ground Floor) in **"SAI SRINIVAS NAGAR COLONY" PHASE-I, Situated at DAMMAIGUDA MUNICIPALITY,** Keesara Mandal , Medchal-Malkajgiri District and Bounded as follows: North: Plot No.127, South: Plot no.129 part, East : plot nos. 133&132, West: 30' Wide Road, belonging to one Smt.Smitha, W/o. Sri Maddi Hanumath Chandra Sekhar, Hindu, Aged about:37 years, Occupation: Housewife, R/o. Flat No.103, Pranav Residency, Gandhinagar, Hyderabad. I hereby call upon any objections or claim with regard to the said sale within 7 days, failing which it shall be deemed that there are no claims or objections with regard to the said Property and any claim or objection thereafter will not be entertained.

Sd/- D. NARENDER GOUD, Advocate
H. NO: 1-8-58/1, 1st Floor, Above Swiss Castle Bakers Laxmi Nagar Colony, North Kamalanagar, ECIL, HYD- 62
Ph : 9849317817, 9849147081